
"మాష్టారు ఈ అప్లికేషన్ నింపిపెట్టరూ!"

వరంధామయ్యగారు తలెత్తి చూశారు. ఎదురుగా నిలబడ్డ నేను ఎర్రని కవరును అతని ముందుకు తోశాను.

"కూర్చో" అన్నారు. నేను కూర్చున్నాను. కవరులో నుంచి అప్లికేషన్‌ఫారం తీసి చదవసాగారు. నేను ఆయననే గమనిస్తూ కూర్చున్నాను.

# ముసుగు(లు)

భమిడిపాటి గౌరీశంకర్



నేను ప్రైవేట్ స్కూల్‌లో చేరి సుమారు ఏడు సంవత్సరాలవుతుంది. అందుకు సహాయపడింది కూడా ఈయనే. నాకన్నా మూడు సంవత్సరాలు సీనియర్. జ్ఞానాన్ని కురిపించే కళ్ళు, విశాలమయిన నుదురు, చక్కని నిండైన విగ్రహం. ఎదుటివారిని ఆకర్షించే వ్యక్తిత్వం. ఎవరిగురించీ పట్టించుకోరు. తమ గొడవలేవో తమవే. కాని- సహాయం చేయమని వచ్చినవారిని ఉత్తి చేతులతో పంపటం ఆయనకు సాధ్యం కాదు. అందుకనే మంచి వ్యక్తనే పేరుంది.

"అయితే... ఈ ఉద్యోగం వస్తే వెళ్ళిపోతావన్న మాట" ఆలోచనల నుంచి తేరుకొని ఆయన వైపు చూశాను. ఆయన మొహంలో ఏ భావమూ నాకు కనిపించలేదు.

"రావాలి కదండీ.... అప్లికేషన్ పెట్టగానే ఉద్యోగం వస్తే ఈ దేశంలో ఇంతమంది నిరుద్యోగులుండరు కదండీ... అయినా మనవంటి ఉత్తర దక్షిణాలు లేని వారికి ఉద్యోగాలు వస్తాయంటారా?" నా మాటల్లో నిరాశ ధ్వనించింది.

"అది కాదమ్మా.... నీకు తగిన అర్హతలున్నాయి. ప్రయత్నం చేస్తున్నావు మంచిదేకదా! చూడమ్మా నిరాశ మనిషి అభివృద్ధిని నాశనం చేసే చీడ పురుగు. నీకు మంచి జరగాలన్నదే నా ఆశ..."

"ప్రభుత్వం గుర్తించిన సంస్థ. మంచి జీతం. ముఖ్యంగా లెక్చరర్ ఉద్యోగం అంటే ఎంతో హోదా, గౌరవం ఉన్నాయి. నాకు తెలిసిన సబ్జెక్టును పదిమందికి చెబుతూ ఈ ఉద్యోగమే వస్తే నా సమస్యలన్నీ తీరిపోయినట్టే...."

వరంధామయ్యగారు అప్లికేషన్ నిలపటంలో నిమగ్నమయినారు. అవసరమయినచోట తగిన సమాధానాలిస్తూ కూర్చున్నాను. పది నిముషాలు గడచిన తరువాత పూర్తి చేసిన అప్లికేషన్ నా చేతిలో పెడుతూ ఆయన

మైన సూచనలిచ్చారు. చివర్లో "నీవే నింపుకోవచ్చు కదమ్మా" అన్నారు.

"లేదు మాష్టారు. నేను ఈ స్కూల్లో చేరటానికి, సక్రమంగా నా బాధ్యతలు నిర్వహించటానికి మార్గదర్శకులు మీరు. మీవంటి పెద్దల ఆశీర్వాదాలు నాకవసరం. కౌంటర్‌లో ఆగిన నాకు ఒకదారి చూపించి, ఎం.ఏ. వరకు చేరటానికి సహకరించిన దేవుళ్ళు మీరు. అందుకనే ఈ పని మీ చేతనే చేయించాను..."

"నీవు మళ్ళీ ఎక్కువగా పొగుడుతున్నావమ్మా. నేను అందరిలాంటి వాడినే. మనం చూసే చూపులోనే మంచి-చెడు ఉంటాయి. అయినా నేను చేసింది ఏముంది. అంతా నీ కృషి. పట్టుదల"

"వస్తాను సార్..." అంటూ బయటకు వచ్చాను. ఆ రోజే అప్లికేషన్ పూర్తిచేసి పోస్టు చేశాను.

xxx xxx xxx

మాది శ్రీకాకుళం దగ్గర ఓ చిన్న గ్రామం. నేను, మా నాన్న అమ్మ ఇదే మా కుటుంబం. సొంత ఊళ్ళో చిన్న ఇల్లు ఉంది. నాకు ఇంటర్ పూర్తయినరికి ఉపాధ్యాయునిగా పదవి విరమణ చేసిన మా నాన్నగారు నీతి, నిజాయితీల వలన సంపాదించిన మంచి పేరును మిగిల్చి చనిపోయారు. వ్యక్తులు సంపాదించుకున్న మంచి, వారి మరణానంతరం అతనికి సంబంధించిన వారికి ఎంతగా ఉపయోగపడుతుందో నాకు అనుభవం అయింది. మా నాన్న సంపాదించుకొన్న 'మంచి' వలన నన్ను మా అమ్మను గ్రామస్తులందరూ ఎంతో అభిమానంగా చూసుకున్నారు. నాకు పెళ్ళీడు వచ్చింది. కాని వసరులను కొనటానికి కావలసినంత డబ్బులేదు. నన్ను చూసి స్వచ్ఛందంగా వరించటానికి కావలసిన అందం కూడా నాకు లేదు. మా నాన్నకు వచ్చే పెన్షన్ మా కుటుంబ నిర్వహణకు చాలదు. తప్పదు. నేను ఏదో ఒక ఉద్యోగం చేయాలి. నన్ను ఆడపిల్లగా తగిన హద్దులలో పెంచుతూనే జీవితం గురించి చక్కగా ఆలోచించగలిగే అవగాహనను కలిగించిన నాన్నంటే నాకెంతో గౌరవం. ఈ అవగాహనే జీవిత సమరానికి ఆయుధంగా నేనిప్పుడు ఉపయోగించుకోవాలి.

ఇదిగో ఈ సమయంలో మా పక్క పోర్షన్‌లో వరంధామయ్యగారు దిగారు. ఆయన ఘోటక బ్రహ్మచారి. వయసు సుమారు అరవై సంవత్సరాలు ఉంటాయి. మా గురించి వాకబు చేసి నన్ను బలవంతంగా ఈ స్కూల్‌లో జాయిన్ చేశారు. మాది గ్రామమైనా పట్టణానికి కావలసిన హంగులన్నీ ఉన్నాయి. కాన్వెంట్ కన్నా పెద్దదిగా చెప్పుకొనే ఒక ప్రయివేట్ పాఠశాల కూడా ఉంది. అక్కడే టీచర్‌గా నా కెరీర్ ప్రారంభమయింది. వరంధామయ్యగారి సహాయం వలన ఇంటర్‌లో చదువు ముగించిన నేను వరంధామయ్యగారి సహకారంతో ఎం.ఏ. కూడా పూర్తిచేశాను.

మనకున్న అర్హతలకు తగిన ఉద్యోగం రావాలి అనేది అందరికీ ఉండే సహజమైన కోరిక. అందుకు నేను భిన్నం కాదు. కాని అవకాశం దొరికినప్పుడు నిరాశకు లోనవ్వకుండా, దానిని వినియోగించుకోవాలి. ఉద్యోగం మనకు వస్తుందా, రాదా అనేవి వేరే ప్రశ్నలు. కాని మన ప్రయత్నం మనం చేయాలి కదా! ఈమధ్య ఓ దినపత్రికలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయివేట్ కళాశాలకు జూనియర్ లెక్చరర్లు కావాలనే ప్రకటన చూసి, అప్లికేషన్‌పెట్టాను.

ఉద్యోగం వస్తుంది... రాకపోతుంది... నా ప్రయత్నం నేను చేశాను. అనే నాకు తృప్తి.

xxx xxx xxx

జడ్జి : "నువ్వా చీరలు షాప్‌ను కొల్లగొట్టావు అవునా?

ముద్దాయి : అవును!

జడ్జి : మూడుసార్లు వరుసగా ఒకే షాప్‌ను దోచుకున్నావు. ఎందుకని?

ముద్దాయి : ...ఎందుకంటే మా ఆవిడకు ఆ చీరలు నచ్చలేదు. మార్చుకోవడానికని మూడుసార్లు వెళ్ళాను.

–ప్రీతి, హైదరాబాద్

"ఆహా! అయిందండి వారిద్దరి మధ్య వ్యవహారం. రూములోకి వెళ్ళిన వారు ఎంతకీ తిరిగిరారు కదా! ఏమిటో అంత రాచకార్యాలు మరి' లెక్కలు మాష్టారు ముకుందం గొంతు - వరంధామయ్య గారి వద్ద నుంచి స్టాఫ్ రూమ్‌లోనికి వెళుతున్న నాకు వినిపించింది.

ఇంటర్వెల్ సమయం- గీతామణి, గోవిందం, ముకుందంలు, ఒక్క దగ్గరకు చేరారంటే ఎవరింటికో నిప్పు పెటారన్నమాటే. కాని ఆ ఇల్లునాదేనని ఇప్పుడు తెలిసింది. ఎదుటి వారి గురించి చెడుగా చెప్పుకుని ఆనందించడం కొందరి మానసిక దౌర్బల్యం మరి.

"ఆఁ.. ఏముంటాయి రాచకార్యాలు. ఆయనకు పెళ్ళి కాలేదు. ఆమెకు పెళ్ళి కాలేదు. నీకు నీ వారు లేరు... నాకు నా వారు లేరు..." కూనిరాగం అందుకున్నారు సైన్స్ మాష్టారు గోవిందం.

"బాగుంది మీ సంబడం... ఆవిడ ఎలా పోతే మీకేమిటట నష్టం... ఆవిడిష్టం ఆవిడిది... అయినా మన కెందుకు మధ్యన..." హిందీ మేడమ్ గీతామణి మాటల్లో ఇంకా వారిద్దరూ ఏమైనా చెబితే విందామనే ఆసక్తి ధ్వనిస్తున్నది. గీతామణి నా తరువాత జాయినంది ఈ స్కూలులో. కాని నేనంటే ఎందుకో ఆవిడకు కోపం. కారణాలు నాకు నాకు తెలియదు. ఆవిడకు తెలియదనే నా ఉద్దేశ్యం. గీతామణిని చూసినవారెవరు ప్రేమించరు. కారణం ఆవిడ శరీరాకృతి. అందవిహీనం. కాని తాను మాత్రం ఫలానా- ఫలానా వాళ్ళు ఏ సమయంలో తనను ఎలా ప్రేమించింది చిలువలు పలువలుగా చేర్చి చెబుతుంది. వాస్తవంలో పొందలేని దానిని ఊహలలో చిత్రించుకొని ఎదుటి వారికి చెప్పి ఆనందిస్తుంటుంది. ఇదో మానసిక జబ్బు అని ఆవిడ గ్రహించదు. చెబితే వినిపించుకోదు.

వారి మాటలు గుమ్మం దగ్గర నిలిచే విన్న నాకు ఒక క్షణం... ఒకే ఒక్క క్షణం... పండే గాయమయింది. ఆ తరువాత మామూలే.

అలవాటు పడితే విషం కూడా ఔషధం లాగ పనిచేస్తుంది.

నవ్వు కొని... చిన్నగా దగ్గాను.... నా ఉనికి వారికి తెలియాలని-

అందరూ సర్దుకొన్నారు... నవ్వు ముఖానికి పులుముకుని నా వైపు చూసారు...

వీధిలో పిల్లలు ఆడుకుంటున్నారు. ఇంకా బెల్ కాలేదు.

నా కేమి పిరియడ్స్ లేకపోవడంతో భగవద్గీత పట్టుకుని కూర్చున్నాను...

ఏదో కథల పుస్తకం చదువుతున్న ముకుందం, దానిని గోవిందం ముందుకుతోస్తూ – "చూడండి సార్.... దెయ్యాలు వేదాలు చదవడమంటే ఇదే కాదా!" అన్నాడు ఏదో పేజి చూపిస్తూ....

గోవిందం కూడా ఆ పేజీని శ్రద్ధగా చూస్తున్నట్లు నటించాడు.

వారి మాటలు నాగురించేనని నాకు తెలుసు. నాకు తెలుసునని వారికి కూడా తెలుసు. కాని ఏమిటో వారికది సరదా!

నామీద వీరికెందుకు అసలు కోపం - బహుశా ఎవరితోనూ చనువుగా కలవడిగా ఉండని నా వ్యక్తిత్వం అయి ఉండవచ్చు. రిజర్వ్‌డుగా ఉండట మంటే నాకు మొదటి నుండి ఇష్టం. ఇందుకు మా ఇంటి ప్రభావం కూడా ఒక కారణం కావచ్చు. అయితే... ఇంత మాత్రానికే ఇంతటి దారుణమైన మాటలు అనవలసిన అవసరం లేదు. కాని తన వర్గం కాని మనుషులను బాధించాలంటే ఇంత కఠినమైన మాటలు తప్పవని వారి భావం కావచ్చు.

ఏది ఏమైనా మా మధ్య ఏదో అగాథం మాత్రం ఉంది. దానిని పూడ్చే సాధనాలు నా దగ్గర లేవు. అంత అవసరం కూడా నాకు కనిపించలేదు.

ఇంతలో బెల్లు మోగింది... నా ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ -

అందరూ వెళ్ళిపోయారు... దూరంగా క్లాసు రూముల నుంచి పిల్లలు చదువుతున్న పాఠాలు గోవిందం, గీతామణి చెప్పే పాఠాలు గేలగేలగా వినిపిస్తున్నాయి.

స్టాఫ్ రూమ్‌లో నేను, ముకుందం మిగిలాము.

మెల్లగా నా దగ్గరకు వచ్చారు ముకుందం- "మేడమ్! నాకొక చిన్న హెల్ప్ చేయాలి... మారేమి లేదు... ఒక ఫిఫ్టీ రూపీస్ సర్దగలరా!... వెధవ గోవిందాన్ని అడిగాను లేదన్నాడు. బార్లకి, పికార్లకి అయితే ఉంటాయి కాని నాకు ఇవ్వటానికి మాత్రం ఉండవు... వెధవ... నెలాఖరు రోజులు.. జీతం రాగానే సర్దేస్తాను... మరేమి అనుకోకుండా..."

చిన్నగా నవ్వి... బాగ్‌లో నుంచి ఏభై నోటును తీసి ఇచ్చాను.

'థాంక్స్‌ండీ... జీతం రాగానే ఇచ్చేస్తాను... వస్తానండీ...'' వెళ్ళిపోయాడు ముకుందం.

నిశ్శబ్దం...

ఎందుకు మనుషులు ఇంతగా నటిస్తారు... కొద్ది క్షణాల క్రితం వరకు గోవిందంతో కలసి నా మీద అవాకులు చవాకులు విసిరిన ముకుందం... ఇప్పుడు గోవిందాన్ని వెధవంటున్నాడు... రేపు గీతామణిని కూడా... మిగిలిన వారు కూడా ఇంతే కదా! ఇలా వాళ్ళ స్నేహాలు?... ఎందుకు ఇటువంటి స్నేహాలు...

ఎందుకీ న...ట...న... అసలు ఈ ప్రపంచంలో ప్రతీ ఒకరు నటులే. అధికారి ప్రాపకం కోసం ఉద్యోగస్తులు, ప్రేమికురాలి ప్రాపకం కోసం ప్రేమికుడు, ఉన్న వారి దగ్గర లేనివాడు ఇలా... ప్రపంచంలో ప్రతీ అడుగు !!! మనిషి జీవించి ఉన్నంత వరకు ప్రతీ క్షణం... నటించడమే.. బుచ్చిబాబుగారు అన్నట్లు ఎంత బాగా నటించగలిగితే అంత గొప్పవారమన్నమాట....

ఎందుకీ నటనలు... ముసుగులు... ఎందుకంటే అవసరం. 'అవసరం' అనేది మనిషిని ఎంతకైనా తెగించేటట్లుగా చేస్తుంది.

ముకుందం అవసరం తీరగానే.... మళ్ళీ మామూలే... కుక్కతోక వంకర....

కీటకాలలో ఒక రకం కీటకం ఆహారం కోసం రకరకాల రంగులు మారుస్తుందట... మనిషి కూడా ఈ సృష్టిలో కీటకమే కదా! అవసరం కోసం రకరకాలుగా ముసుగులు ధరిస్తారు. అవసరం కాగానే - యధార్థంలో తన నిజస్వరూపం చూపుతాడు. మానవ జీవన సూత్రంలో ఇదొక అద్భుతమైన పనితనంగా నాకనిపిస్తుంది.

